DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 02-05-2026

# శ్రామికశక్తి అవార్డు అందుకోవడం గర్వకారణం

- కార్మికుల సమస్యల పరిష్కారంలో ఐఎన్‌టీయూసీ ఎప్పుడూ ముందుంటుంది
- దండు రామచంద్రయ్య



6



# హేమచల లక్ష్మి - నృసింహ స్వామి వారి కళ్యాణం కమనీయం

- ఆరవదశబ్దం లో స్వయంభుగా వెలసిన శ్రీ హేమాచల లక్ష్మి నృసింహ స్వామి
- మహోత్సవానికి హాజరైన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క ..
- రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికీ ముత్యాల తలంబ్రాలతో పాటుగా పట్టు వస్త్రాలు అందజేత....



మంగపేట మే 01డీడీ 9 వార్త

మంగపేట మండలం మల్లూరు గ్రామం లో క్రీస్తు శకం ఆరవదశబ్దం లో స్వయంభుగా వెలసిన శ్రీ హేమాచల లక్ష్మి నృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనాడు జరిగిన స్వామి వారి కళ్యాణం కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క హాజరవ్వగా దేవస్థాన ఈవో తో పాటుగా ఆలయ అర్చక సిబ్బంది పూర్వకుంభంతో స్వాగతం పలకగా అభిజిత్ లగ్నమందు స్వామి కళ్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి ముత్యాల తలంబ్రాలతో పాటుగా పట్టు వస్త్రాలను అందజేశారు,

9

# అధిక వడ్డీలకు విలవిల..



4

- ఏజెన్సీలో అధిక వడ్డీ
- వ్యాపారం నియంత్రించాలి..
- అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్న వ్యక్తులపై మనీలాండరింగ్ కేసు నమోదు చేయాలి...

# రైతులు ఎలాంటి ఆందోళన చెందకండి



6

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి
- మద్దతు ధరతో 2–3 రోజుల్లో కొనుగోలు పూర్తి

# కార్మిక పక్షపాతి తెలుగుదేశం పార్టీ

- ప్రపంచ కార్మిక వర్గానికి టిడిపి మే డే శుభాకాంక్షలు.
- ఖనిలో ఘనంగా మేడే వేడుకలు.



**డిడి9వార్త / రామగుండం మే 2:**

రామగుండం నియోజక వర్గ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కార్యాలయంలో మే డే సందర్భంగా జండా ఆవిష్కరించి పోచమ్మ మైదానంలో మెయిన్ చౌరస్తాలో కూడా మే డే కార్మిక జెండాని ఎగరవేయడం జరిగింది. ఆనాడు షికాగో నగరంలో అమెరికా పరిపాలకులు అక్కడున్నటువంటి ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు పై విచక్షణా రీతిగా కాల్పులు జరిపి అనేక మంది కార్మికులు ను పొట్టన పెట్టుకున్నదన్నారు. ఆరోజు కార్మికులు 18గంటల పనితీరుకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడితే ఎంతోమంది కార్మికులు చనిపోవడం జరిగింది. ఆరోజు కార్మికులు చేసినటువంటి సేవలు మరవరానివి వారు ఎనిమిది గంటలు పనితీరును కోరడం జరిగింది. దానికి అనుగుణంగా అమెరికా ప్రభుత్వం ఈ ఎనిమిది గంటల పనితీరును అమలు చేయడం కూడా ఈరోజు జరిగింది. అందుకే మేడే ప్రతి ఒక్క కార్మికుడు కర్షకుడు ఈ పండుగను జరుపుకోవాలని టిఎన్టియుసి తెలుగుదేశం పార్టీ పక్షాన కోరుకుంటున్నాము.కే నిమ్మకాయ ఏడుకొండలు రాష్ట్ర సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ టి ఎన్ టి సి వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టిసి అధ్యక్షుడు ప్రగడపల్లి రాజనర్సు కోశాధికారి కొండి శ్రీనివాస్ టిఎన్టిసి ప్రసార కార్యదర్శి పాత నర్సింగరావు టిఎన్టిసి రాష్ట్ర కాంట్రాక్ట్ కార్మిక ప్రెసిడెంట్ నా రెడ్డి స్వరాజ్యం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి కామెర రాజబాబు రామగుండం నియోజకవర్గం ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు కూసి నర్మదా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు బరిగల కళావతి రాష్ట్ర మాజీ మహిళా కార్యదర్శి మాటేటి లక్ష్మి టి ఎన్ టి యు సి,రాష్ట్ర అధ్యక్షురాలు ఇందారపు రాజబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు రామగిరి రాజేశ్వరి కార్పొరేషన్ ఎస్సీ సెల్ కార్యదర్శి మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హక్కులను హరిస్తే ఈ పాలకులకు తగిన గుణపాఠం తప్పదు...

- లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించాలి...
- సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు : సూడి కృష్ణారెడ్డి




**గోవిందరావుపేట,మే,1(డిడి 9 వార్త)**

కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తే ఈ ప్రభుత్వాలకు కార్మిక వర్గం చేతిలో శిక్ష తప్పదని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం సిపిఎం, సిఐటియు ప్రజా సంఘాల గ్రామపంచాయతీ,ఆశ, అంగన్వాడి , భవన నిర్మాణం,ఆటో, హమాలి, సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడలో ఎర్రజెండాలు ఎగరేశారు. 8 గంటల పని దినం కోసం ప్రాణాలర్పించిన చికాగో నగర అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. పసర నుండి గోవిందరావుపేట చల్వాయి వరకు జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గోవిందరావుపేట బస్టాండ్ సెంటర్ పసర చల్వాయి గ్రామాల్లో జరిగిన సభల్లో కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి 129 కార్మిక చట్టాలను సవరించి కార్మికుల హక్కులను హరించిందని ఆరోపించారు. కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు పోరాడే హక్కు లేకుండా చేసిందని అన్నారు. చికాగో నగరంలో కార్మికుల రక్తంతో 8 గంటల పని విధానం వస్తే దాన్ని నేడు బిజెపి ప్రభుత్వం 12 గంటల పని విధానం తీసుకువచ్చి శ్రమ దోపిడీకి పాల్పడుతుందని మండిపడ్డారు. కనీస వేతనం అమలుకాకుండా పెట్టుబడిదారీ వర్గానికి దోపిడీ సంస్థగా బిజెపి మారిందని విమర్శించారు.ఈ ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని శ్రామిక వర్గం రాజ్యం ద్వారానే కార్మిక సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు కార్మిక రాజ్య సాధన కోసం కార్మికులంతా ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు దుస్స సతీష్,ఐలయ్య , మండల ప్రధాన కార్యదర్శి జిట్టబోయిన రమేష్,మండల కమిటీ నాయకులు అంబాల మురళి,కోటే కృష్ణారావు గుండు రామస్వామి కన్నోజు సదానందం, చలసాని వెంకటేశ్వరరావు ,తీగల ఆగిరెడ్డి, గొంది రాజేష్,కడారి నాగరాజు, ఖ్యాతం సూర్యనారాయణ,సప్పిడి ఆదిరెడ్డి , కళ్లెం నారాయణ ,మేటేం సాంబయ్య, అనిల్, పద్మారాణి,ఆది లక్ష్మి, సప్పిడి నరసమ్మ, విజయ కుమారి , రాజు, సీతయ్య ,లెనిన్, చంద్రారెడ్డి,సువర్ణ, కవిత , వరలక్ష్మి ,స్రవంతి, కమల, తదితరులు పాల్గొన్నారు.

# పురుగు కాటుతో ప్రాణాపాయం...కుటుంబం దిక్కుతోచని స్థితి

- చికిత్స కోసం దాతల సహాయం కోరుతున్న బాధితుడు

**పెద్దపల్లి బ్యూరో, మే 01 (డిడి9 వార్త):**

8 ఇంక్లైన్ కాలనీ సంతోష్ నగర్‌కు చెందిన కన్నం శ్రీనివాస్ (35) తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబంతో కలిసి ఆపన్నస్థితిలో ఉన్నాడు. శ్రీనివాస్‌కు ఎడమ కాలికి పురుగు కుట్టడంతో ప్రారంభమైన గాయం తీవ్ర ఇన్ఫెక్షన్‌గా మారింది. మడిమ నుంచి తొడ వరకు విస్తరించిన ఇన్ఫెక్షన్ కారణంగా కాలు బయట పెట్టలేని స్థితికి చేరుకున్నాడు. తీవ్రమైన నొప్పితో బాధపడుతూ రోజువారీ పనులకు వెళ్లలేకపోతున్నాడు. జీవనోపాధి కోల్పోవడంతో కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇద్దరు చిన్న కుమారులతో కుటుంబం దుర్భర పరిస్థితిలో జీవనం సాగిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న మిత్రులు ముందుకు వచ్చి, మీస వికాస్ ద్వారా ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యుడు రౌతు గణేష్ సహకారంతో కొంత ఆర్థిక సహాయం అందించారు. అయితే అది తాత్కాలిక ఉపశమనం మాత్రమే అయ్యిందని తెలిపారు.



చికిత్స కొనసాగించడానికి, కుటుంబాన్ని నిలబెట్టడానికి మరింత ఆర్థిక సహాయం అవసరమని బాధితుడు వేడుకుంటున్నాడు. "నా కుటుంబాన్ని ఆదుకోండి" అంటూ సహృదయులను అభ్యర్థిస్తున్నాడు.



# పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబానికి బాసటగా వ్యాల్ల హరీష్ రెడ్డి

**డిడి9వార్త / రామగుండం మే 2:**

గోదావరిఖని స్థానిక సంజయ్ నగర్ కు చెందిన కండె రామస్వామి ఇటీవల ప్రమాదంలో కాలు కోల్పోగా చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి స్పందించారు. పార్టీ నాయకులను మృతుడు రామస్వామి ఇంటికి శుక్రవారం పంపించారు. కుటుంబానికి బాసటగా ₹ 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నియోజకవర్గ పరిధిలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో సేవా కార్యక్రమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు. ఇదే క్రమంలో పార్టీ శ్రేణులతో పాటు సామాన్య ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు ఉన్న నేనున్నానంటూ ఆపన్న హస్తం అందిస్తున్నాడు. కుటుంబ పెద్ద ను కోల్పోయిన కుటుంబ సభ్యులను కలిసి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఓదార్చారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్, పార్టీ నాయకులు జాహిద్ పాషా, కోదండ రామాలయం ఆటో యూనియన్ అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్, రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు ఈర్ల ఐలయ్య, బీఆర్ఎస్ నాయకులు పల్లె సురేందర్ తదితరులు ఉన్నారు.



# ఆర్జీ-3లో ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో 140వ మే డే నిర్వహణ

- ఓసీపీలు, కాలనీల్లో జెండా ఆవిష్కరణలు

**పెద్దపల్లి బ్యూరో, మే 01 (డిడి9 వార్త):**

ఆర్జీ3 ప్రాంతంలో ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో 140వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఓసీపీ 1, ఎస్ఎంఎస్ ప్లాంట్ , ఓసీపీ 2, సెంటర్‌నీ కాలనీలోని ఐఎఫ్టీయూ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు చేపట్టారు.

ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ... చికాగోలో ఎనిమిది గంటల పని విధానం కోసం కార్మికులు చేసిన పోరాటాలను గుర్తుచేశారు. ఆ పోరాటాల్లో అమరులైన కార్మికుల త్యాగాల ఫలితంగా 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందన్నారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పి. రమేష్, టి. రాజమల్లు, బి. శ్రీనివాస్, డి. శ్రీనివాస్, సంపత్, నాగరాజు, రవీందర్, రాజు, రాఖి, ఆర్. మల్లేష్, టీ. కనకలక్ష్మి, ఎస్. ఓదెమ్మ, ఆర్. రాధ, మల్లమ్మ, అరుణ, ఈ. లక్ష్మి పాల్గొన్నారు.





# అధిక వడ్డీలకు విలవిల..

- **ఏజెన్సీలో అధిక వడ్డీ వ్యాపారం నియంత్రించాలి..**
- **వారం ఫైనాన్స్ పేరిట ఆదివాసుల రక్తం పిలుస్తున్నారు..**
- **అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్న వ్యక్తులపై మనీలాండరింగ్ కేసు నమోదు చేయాలి...**

**మే 01 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం వాజేడు మండలాల వ్యాప్తంగా వడ్డీ వ్యాపారులు వేలాదిమంది ఆదివాసి పేద ప్రజలను రక్తం పిండి నడ్డి విరుస్తున్నారనీ గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అధిక వడ్డీ నియంత్రణ చేయాలని కోరుతూ,శుక్రవారం వెంకటాపురం మండల తాసిల్దార్ ఎం వేణుగోపాల్ కి మెమొరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం తాసిల్దార్ కి వివరిస్తూ ఆదివాసీ గూడెల్లో పలుచోట్ల వారం వారం, నెల నెలా ఫైనాన్స్ వ్యాపార దందా చేస్తూ.అధిక వడ్డీ వసూలు చేస్తున్నారని.మండలంలో అక్రమ సంపాదన మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతుందని అన్నారు.ఎలాంటి అనుమతి లేకుండానే ప్రతి వారం కొందరు ఆంధ్ర నుండి వచ్చి గ్రామాల్లోని ఆదివాసీ చిరు వ్యాపారులను అడ్డాగా చేసుకొని వారి ఆవాసాలనే ఆసరాగా మలుచుకొని వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. ఆంధ్ర ప్రాంతం నుండి నుంచి కొందరు ఇక్కడ ఏజెంట్లతో వడ్డీ వ్యాపారం దీర్ఘకాలికం గా కొనసాగిస్తున్నారనీ మండిపడ్డారు. ఏజెన్సీలో ఎలాంటి వ్యాపారం చేయాలన్న 1/70 చట్టానికి లోబడి ఉండాలన్న నిబంధనలు ఉన్నాయని.అధిక వడ్డీ నియంత్రణ చట్టం 1978 మరియు మనీ లాండరింగ్ చట్టాలను తుంగలో తొక్కుతూ ఆదివాసీ అమాయకుల రక్తం పీల్చే విధంగా ఏజెన్సీలో వడ్డీ వ్యాపారులు పేట్రేగిపోతున్నారని మండిపడ్డారు.ఎలాంటి అనుమతులు లేకుండా అధిక వడ్డీ ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్న వ్యక్తుల చర్యలు తీసుకోవాలని మండల తాసిల్దార్ని కోరారు. లేని పక్షంలో ఆదివాసి గూడాల నుండి ఫైనాన్స్ వ్యాపారులని తరిమికొట్టే రోజు వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ ఉన్నారు.




# ఆర్జీ-3 ఐఎన్టీయూసీ కార్యాలయంలో మే డే వేడుకలు

- **మబ్బు శంకర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్మికుల ఐక్యతకు పిలుపు**

**పెద్దపల్లి బ్యూరో, మే 01 (డిడి9 వార్త):**

మే డే సందర్భంగా ఆర్జీ3 ఐఎన్టీయూసీ లేబర్ కాంట్రాక్ట్ యూనియన్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మబ్బు శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రీజినల్ జనరల్ సెక్రెటరీ బండ కిరణ్ రెడ్డి, సెంట్రల్ సెక్రెటరీ ఉడుత శంకర్ యాదవ్ పాల్గొన్నారు. సెక్యూరిటీ ఇన్‌చార్జి శ్రీరాములు కుమార్, మహిళా నాయకురాలు రజితతో పాటు ప్రశాంత్, రమేష్ పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ములకపాడు సబ్ స్టేషన్ వద్ద మేడే కార్యక్రమం

- **జెండాను ఆవిష్కరించిన అసిస్టెంట్ లైన్మెన్ రామచందర్రావు**
- **పాల్గొన్న కాంగ్రెస్ మండల నాయకులు**

**మే1 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం ములకపాడు విద్యుత్ ఉపకేంద్రం వద్ద అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఐఎన్టియుసి ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లైన్మెన్ పిడుగు రామచందర్రావు జెండాను ఆవిష్కరించిచారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందిని స్థానిక కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. విద్యుత్ సిబ్బంది ఎండ వానలతో సంబంధం లేకుండా ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫరా అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని నాయకులు కొనియాడారు. వారి కష్టాన్ని గుర్తించి సమాజం ఎల్లప్పుడూ వారిని గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది నరసింహారావు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పుల్కా వెంకట రమణారెడ్డి మండల ఉపాధ్యక్షులు నటరాజ్ స్వామి తెల్ల హరికృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి సీతారామారావు కాశినగరం సర్పంచ్ వెంకటేశ్వరావు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ది ప్రవీణ్ తెల్ల శేఖర్ యువజన నాయకుడు తాటి వంశీ తదిరదులు పాల్గొన్నారు.



# ఘనంగా మేడే..

- **వేడుకలను నిర్వహించించిన సిపిఐ మరియు ప్రజాసంఘాలు..**

**మే01 డిడి9 వార్త వెంకటాపురం.**

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఈరోజు వెంకటాపురం మండలంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో CPI పార్టీ మరియు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున రావు జండా ఆవిష్కరించారు ఆ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులతో వెట్టి సాకిరి చేయించుకుని, వారికి ఇవ్వవలసిన రీతిలో జీతాలు ఇవ్వకపోగా తక్కువ జీతాలతో దోసుకుంటున్నారని దుయ్యబట్టారు. కార్మికులు గాని, శ్రామికుల గాని, మెకానిక్ వర్కర్స్ గాని, స్కీము వర్కర్లైన మిడ్ డే మీల్స్ వర్కర్స్, సెకండ్ ఏఎన్ఎంస్, పంచాయతీ కార్మికులు, వివిధ షాపుల్లో పనిచేసే కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఇంకా తదితర సంఘాల్లో పనిచేసే వారికి నష్టపరిచే విధంగా చట్టాలు చేయుచున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో కార్మికులకు పని దొరికే పరిస్థితి ఉండదు. కార్మికులు చేసే పనులు యంత్రాలతో చేయించాలని ప్రయత్నాలు జరుగుచున్నవి. అందుకోసం కార్మికులందరూ ఒక తాటిపైకి వచ్చి ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా తెలియజేశారు. రాబోయే రోజులు చాలా భయంకరంగా ఉంటాయని నాలుగు లేబర్ కోల్డ్ తీసుకొచ్చి మోసాలు చేయుచున్నారని ఆ ప్రయత్నానికి అడ్డు తగలవలసిన అవసరము మన పై ఉందని మన హక్కులు సాధించుకునే వరకు కార్మికులందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని సందర్భంగా తెలియజేశారు. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కట్ల రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రామకృష్ణ, రైతు సంఘం మండల నాయకులు బొల్ల నరసింహారావు, మిడ్ డే మీల్స్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కుడుముల సమ్మక్క, అంగన్వాడి జిల్లా కార్యదర్శి మీనా కుమారి, డి హెచ్ పి ఎస్ నాయకులు సంకఆదినారాయణ, సిహెచ్ లక్ష్మీనారాయణ, పోరండ్ల రామరాజు, సివిల్ సప్లై కార్మికులు రమేష్, మెకానిక్ వర్కర్స్ యూనియన్ నాయకులు పల్లె సునీల్, సర్వేశ్వరరావు, భవన కార్మికుల సంఘం నుండి పోలం కొండయ్య, వివిధ ప్రజాసంఘాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.







# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- **హక్కుల కోసం పార్లమెంట్‌లో పోరాడుతా: ఎంపీ వంశీకృష్ణ**

**పెద్దపల్లి బ్యూరో, మే 01 (డిడి9 వార్త):**

కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆయన కార్మికుల సమస్యలు, సంక్షేమ చర్యలపై మాట్లాడారు. గతంలో కార్మికులు అధిక పనిగంటలు, తక్కువ వేతనాలు, భద్రతా లోపాలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కార్మిక నాయకుల పోరాటాల ఫలితంగా హక్కులు సాధించుకున్నారని మంత్రి గుర్తుచేశారు. తన తండ్రి, మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి కాలంలో కార్మిక ఉద్యమాలు బలంగా సాగాయని పేర్కొన్నారు. 2047 నాటికి దేశాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలంటే కార్మికుల సమిష్టి కృషి అవసరమని, ముఖ్యంగా నైపుణ్య శిక్షణకు ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 120 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా సుమారు 20 వేల మందికి శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. కార్మికుల పిల్లలకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. కార్మిక శాఖకు బడ్జెట్‌లో రూ.90 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. టి ఓ ఎం సి ఓ ఎం ద్వారా యువతకు శిక్షణ ఇచ్చి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. నిర్మాణ కార్మికుల ఇన్సూరెన్స్‌ను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. హమాలీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు చట్టబద్ధ రక్షణ కల్పించే ప్రత్యేక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఈఎస్ఐ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ... కార్మికుల హక్కులకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రాధాన్యత కల్పించారని గుర్తుచేశారు. 8 గంటల పని విధానం వంటి అంశాలు ఇప్పటికీ మార్గదర్శకమని అన్నారు. “కార్మికుల చెమటతోనే దేశం నడుస్తోంది. వారికి గౌరవం, భద్రత, హక్కులు కల్పించడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యం” అని పేర్కొన్నారు. గ్రామీణ యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందించడంతో వలసలు తగ్గుతాయని తెలిపారు. గిగ్ వర్కర్లు, నిర్మాణ కార్మికులు, హమాలీలు, సింగరేణి కార్మికుల సమస్యలను పార్లమెంట్‌లో బలంగా వినిపిస్తానని హామీ ఇచ్చారు.





# మంథని డివిజన్‌లో ఘనంగా మేడే వేడుకలు

- ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్1104 యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ
- జెండా ఆవిష్కరణ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాజం

**పెద్దపల్లి బ్యూరో, మే 01 (డిడి9 వార్త):**

అంతర్జాతీయ కార్మిక దినోత్స వాన్ని పురస్కరించుకుని మంథని డివిజన్‌లో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెంకట్రాజం జెండా ఎగురవేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్మి కుల శ్రమతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ అధ్యక్షుడు పూర్ణచందర్, కా ర్యదర్శి రఘుపతి రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. కార్మికుల సమ స్యల పరిష్కారానికి యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

విద్యుత్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మే డే వేడుకలను విజయ వంతం చేశారు. కార్మికుల ఐక్యత, సంఘీభావాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమం సాగింది.

# మె డే వేడుకలతో ఎరుపెక్కిన ఎన్టిపిసి

- కార్మికుల సేవలకు ఘన నివాళి
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈడీ సమంత





**పెద్దపల్లి బ్యూరో, మే 01 (డిడి9 వార్త):**

అంతర్జాతీయ కార్మిక దినోత్స వం (మే డే)ను ఎన్టీపీసీ రామగుం డంలో ఘనంగా నిర్వహించారు. ప్లాంట్ పరిధిలోని మే డే పార్క్‌లో శుక్రవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్ట ర్ (రామగుండం & తెలంగాణ) చంద్రన్ కుమార్ సమంత ప్రధాన అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జనరల్ మేనేజ ర్లు, విభాగాధిపతులు పాల్గొని కార్మి కుల పట్ల తమ ఐక్యతను చాటారు. కార్యక్రమంలో కార్మికుల అమూల్య సేవలను స్మరించుకుంటూ సంస్థ అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సమంత మాట్లా డుతూ... సంస్థ అభివృద్ధికి కార్మికుల కృషి, నిబద్ధత, సహనం ఎంతో అవ సరమని తెలిపారు. ఐక్యత, భద్రత, నాణ్యతతో కూడిన పనితీరుతో ముందుకు సాగాలని సూచించారు. ఉద్యోగుల సంక్షేమం, సమగ్ర అభి వృద్ధి పట్ల ఎన్టీపీసీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో వివిధ విభాగాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని మే డే స్ఫూర్తిని ప్రతిబింబించారు. కార్మికుల గౌరవం, కృషి విలువల ను గుర్తు చేసే విధంగా ఈ వేడుకలు నిర్వహించారు.

# కార్మికుల త్యాగాలను హక్కులుగా మలచిన మహనీయుడు అంబేద్కర్ ఆశయాలను మేడే స్ఫూర్తిగా కొనసాగిద్దాం..

- మణుగూరు ఏరియా టి బి జి కె ఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.



**మణుగూరు. మే 1 (డి డి 9వార్త)**

అంతర్జాతీయ కార్మిక దినోత్సం సందర్భంగా మణుగూరు మండలం లోని పీవీ కాలనీ లో ఉన్న జయశం కర్ సార్ టి బి జి కె యస్ కార్యాల యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంక టేశ్వర్లు హాజరయ్యారు. ఏరియా కార్మిక కర్షక లోకానికి వారి కుటుంబ సభ్యులకు ఆయన శుభా కాంక్షలు తెలియజేశారు. ఉత్పత్తి రంగంలోదేశ సంపదను సృష్టిస్తున్న సింగరేణి కార్మికుల కష్టం మరువలే దని ఆయన తెలియచేశారు.

మే డే స్ఫూర్తితో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మిక హక్కుల పరిరక్షణ, సంస్థ ప్రగతి నే లక్ష్యంగా పని చేస్తోందని ఆయన తెలియచేశా రు. కేసీఆర్ పాలనలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు కార్మిక సంఘం గా కొనసాగిన సమయంలో సింగరేణి కార్మిక సం క్షేమానికి అందించిన పథకాలను, సాధించిన హక్కులను ఆయన గుర్తు చేశారు. కార్మిక హక్కుల పరి రక్షణ, కొత్త హక్కుల సాధన కోసం గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ దిశానిర్దేశం, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి నాయకత్వంలో టిబిజికెయస్ చేస్తున్న కార్యాచరణ, ప్రణాళికలు ఆయన వివరించా రు.1886 సంవత్సరంలో చికాగో నగరంలో 3 లక్షల మంది కి పైగా కార్మికులు 08 గంటల పని దినాల కోసం రోడ్డు పైకి వచ్చి స్వచ్ఛందంగా శాతియుతంగా నిరసన చేస్తుంటే విచక్షణ రహితంగా పోలీస్ లు జరిపిన కాల్పుల్లో 6 గురు కార్మికు లు మరణించినారని కొంత మంది నాయకులను ఉరి తీశారని, మరి కొంత మంది అశువులు బాశారని వారందరి ప్రాణ త్యాగాలకు గుర్తుగా మే డే ను జరుపుకోవడం జరుగు తుందని ఆయన తెలిపారు. భారత దేశంలో 1923 లో చెన్నయ్ లో మే డే ఉద్యమం ప్రారంభమైనప్పటికీ బ్రిటిష్ వైస్రాయ్ కౌన్సిల్ లో కార్మిక సభ్యుడిగా ఉన్న అంబేద్కర్ కార్మిక చట్టాలు రూపకల్పన చేశారని 08 గంటల పని దినాల నినాదాలను చట్టం రూపంలోకి మార్చిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని ఆయన కార్మిక వర్గానికి అందించిన చట్టాలే నేడు ప్రతి కార్మికుడికి శ్రీరామ రక్ష లాగా నిలుస్తున్నాయని ఆయన తెలియచేశారు. నేడు కార్మిక వర్గం ముందు అనేక సవాళ్లు ఉన్నా యని అంబేద్కర్ రూపొందించిన చట్టాలకు తూట్లు పొడిచే పెత్తందా రులు పెద్ద ఎత్తున కుట్ర పన్నుతున్నా రని కార్మిక వర్గం ఐక్యత గా ఉంటేనే అంబేద్కర్ సాధించిన హక్కులను కాపాడుకోగలుగుతామని ఈ సం దర్భంగా ఆయన పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, జంగం రాజ్ కుమార్, సమర్పన్, ఉపేందర్ శంకర్, అమీన్, కేశవ స్వామి, బాబులాల్, ఇసాక్, ఈశ్వర్, ఖాజా మొహియుద్దీన్, కిషోర్, రాజా తదిత రులు పాల్గొన్నారు.



# ఆర్జీ-3 ఏరియాలో ఘనంగా మే డే ఉత్సవాలు

- కేఎల్ మహేంద్ర భవన్‌లో జెండా ఆవిష్కరణ
- ముఖ్య అతిథిగా వైవీ రావు

**పెద్దపల్లి బ్యూరో, మే 01 (డిడి9 వార్త):**

ఆర్జీ3 ఏరియాలో అంతర్జా తీయ కార్మిక దినోత్సవం (మే డే)ను ఘనంగా నిర్వహించా రు. శుక్రవారం ఉదయం 9 గంటలకు ఆర్జీ3లోని ఏఐటీ యూసీ యూనియన్ కార్యాల యం కేఎల్ మహేంద్ర భవన్‌లో బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్‌సి. రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కా ర్యక్రమానికి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వై.వి. రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెంట్రల్ సెక్రటరీ జూపాక రామ చందర్, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రట రీ డీటీ రావు పాల్గొన్నారు. అలాగే ఏఎల్పి ఫిట్ సెక్రటరీ గంగాధర్, ఓసీ2 ఫిట్ సెక్రటరీ సురేష్, నానా ఆపరేషన్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ నివాస్, ఎస్ అండ్ పీసీ ఫిట్ సెక్ర టరీ శ్రీనివాసరాజు సహా వివిధ గనులు, విభాగాల యూనియన్ ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.



# టిఎన్టియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**బోనకల్,మే 01,(డీడీ9 వార్త):**

ప్రపంచ కార్మిక దినోత్స వం మేడే ను శుక్రవారం మండల కేంద్రంలోని టీడీపీ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా మాజీ రైతుసంఘం అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ అధ్యక్షతన,తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ టిఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారా వు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా రైతు సంఘం మాజీ అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ టిఎన్టియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న పారిశ్రామిక వేత్తలకు వ్యతిరేకంగా పోరాడి, ఎందరో ప్రాణాలు కోల్పోయి, పరిమిత పనిగంటలను సాధిం చుకున్న మే ఒకటో తారీఖున కార్మికులందరూ మేడే జరుపు కుంటారని,అన్నారు. కార్మిక కర్షక రైతు సోదరులందరికీ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్య వస్థాపకులుస్వర్గీయ నందమూరి తారక రామారావు కార్మిక కర్షక రైతు సోదరుల కోసం తెలుగుదే శం పార్టీ జండా పై గుర్తునే రూ పొందించార ని గుర్తు చేశారు. ప్రతి ఒక్క రాజకీయ పార్టీలో కార్మికుల కోసం అనుబంధ సంఘం ఉంటుందని, భద్రాచ లంలోని ఐటిసి పేపర్ బోర్డులో తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ టిఎన్టియుసి యూనియన్ కొన్ని సంవత్సరాలుగ గెలుపు సాధించడం హర్షనీయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారా యణ,జిల్లా తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్, మండల ఉపాధ్యక్షులు మరీదు బరకయ్య,మండల నాయకులు గంగుల శ్రీనివాసరావు,రావూరి మంగయ్య,కంచేటి వెంకటేశ్వర్లు సంద్ర ప్రసాద్,మామిళ్ళ కొండల రావు,గంగూరి రాఘవరావు,ఆ లేటి చంద్రయ్య,పర్సనబోయిన వీరన్న, తాటి సైదులు,కనపర్తి శిరీష మల్లెబోయిన రాములు, తదితరులు పాల్గొన్నారు.



## మండలగూడెంలో సీసీ కెమెరాల పరిశీలన – ప్రజలకు భద్రతపై అవగాహన

**జనగామ మే 1(డిడి 9వార్త ) బ్యూరో**

మండలగూడెం గ్రామంలో సర్పంచ్ డ్యాగల రాజశేఖర్ అధ్యక్షతన రఘునాథపల్లి ఎస్సై దూదిమెట్ల నరేష్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ వేసవి సెలవుల నేపథ్యంలో ప్రజలు స్వగ్రామాలకు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇంటిని ఖాళీగా వదిలి వెళ్లే ముందు తలుపులు బాగా తాళం వేయడం, పక్కింటి వారికి సమాచారం ఇవ్వడం అవసరమని తెలిపారు. విలువైన నగదు, బంగారం వంటి వస్తువులను బ్యాంకుల్లో భద్రపరచుకోవాలని సూచించారు.

సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగతనాలను నివారించవచ్చని, ఇంటి బయట సరిపడ లైటింగ్ ఉండేలా చూసుకోవాలని అన్నారు.

డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని, ఇవి వ్యక్తిగత మరియు సామాజిక జీవితాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరించారు. డీఅడిక్షన్ సెంటర్లు, కౌన్సెలింగ్ ద్వారా వ్యసనాల నుంచి బయటపడవచ్చని తెలిపారు.



## లారీల కొరతను ఉప ముఖ్యమంత్రి భట్టి దృష్టికి ఆత్మా కమిటీ చైర్మన్

**బోనకల్,మే 01,(డీడీ9 వార్త):**

మిర్యాలగూడెం పట్టణ కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు మొక్కజొన్న కోనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగ్ల కొరత,లారీల సమస్యపై భట్టి విక్రమార్క కలవడం జరిగింది.ఈ సందర్భంగా కోటి మండలంలో వివిధ కొనుగోలు కేంద్రాల వద్ద సుమారు 1,50,000 బస్తాలు కాటాలు వేసి లోడింగ్ కు సిద్ధంగా ఉన్నాయనీ సుమారు 60 వేల బస్తాలు కాటాలు వేసేందుకు ఉన్నాయని అలాగే లోడింగ్ ఇబ్బంది కరంగా ఉందని ట్రాన్స్పోర్ట్ ఏజెంట్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని గోడంల సమస్య వల్ల రైతు సోదరులకు చాలా ఇబ్బందికరంగా ఉందని కోటి వట్టి విక్రమార్క దృష్టికి తీసుకువచ్చారు,ఉప ముఖ్యమంత్రి స్పందించి వీలైనంత త్వరగా లారీలను ఏర్పాటు చేసి గోడం సమస్యలను కూడా పరిష్కారం చేయవలసిందిగా సంభందిత శాఖ అధికారులను ఆదేశాలను జారీ చేశారు,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి బోనకల్లు మండల మొక్కజొన్న రైతు సోదరుల పక్షాన వారు ధన్యవాదములు తెలిపారు,రైతు సమస్యలను వివరించిన ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావుకి కూడా ధన్యవాదములు తెలియజేశారు ,ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# చికాగో అమరవీరుల త్యాగాలతో ఎరుపెక్కిన మే డే

- **కార్మిక చట్టాల రక్షణకు పోరాడాలి: ఏఐటీయూసీ**

**పెద్దపల్లి బ్యూరో, మే 01 (డిడి9 వార్త):**

చికాగో అమరవీరుల త్యాగాలతో మే డే చరిత్ర ఎరుపెక్కిందని, వారి ఆశయ సాధన కోసం నేటి కార్మిక వర్గం ఐక్యంగా పో రాడాలని ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్ర శేఖర్ పిలుపునిచ్చారు.

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని ప్రభుత్వ ప్రాంతీయ హాస్పిటల్‌లో మే డే వేడుకలు నిర్వహించారు. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు చిలువేరి లక్ష్మీనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు. ఆర్టీసీ డిపో, మెడికల్ కాలేజీ ప్రధాన చౌరస్తాలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గోషిక మోహన్ జెండా ఆవిష్కరణలు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1886లో అమెరికాలోని చికాగోలో జరిగిన కార్మిక పోరాటంలో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల వినోదం కోసం వేలాది మంది కార్మికులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. ఆ అమరవీరుల త్యాగ ఫలితమే మే డే అని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం కార్మికులు సాధించిన 44 చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లుగా మార్చే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు.



దీంతో పనిగంటలు పెరగడం, పెన్షన్, గ్రాట్యుటీ, ప్రావిడెంట్ ఫండ్ వంటి హక్కులు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు.

కార్మికులు ఐక్యంగా పోరాడి 8+8+8 విధానం, కార్మిక చట్టాలను రక్షించుకోవాలని, 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయించాలని పిలుపునిచ్చారు. అదే చికాగో అమరవీరులకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఎమ్ఓలు డాక్టర్లు రాజు, అప్పారావు, తిరుమలేశ్, నర్సింగ్ సూపరింటెండెంట్ మరద్ లీనా, సిపిఐ నగర కార్యదర్శి కే. కనకరాజు, తాళ్లపెల్లి మల్లయ్య, రేణికుంట్ల ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక శక్తి అవార్డు జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం

- **కార్మికుల కృషికి గుర్తింపుగా నిలిచిన ప్రతిష్ఠాత్మక సత్కారం.**
- **మొగిలి వేణు రెడ్డి**

**గోవిందరావుపేట, మే 1(డి డి 9 వార్త)**

ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా ప్రతిష్ఠాత్మక "శ్రామిక శక్తి అవార్డు" అందుకోవడం ములుగు జిల్లాకు దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్ఈఈయూ) ఐఎన్‌టీయూసీ 327 ములుగు జిల్లా రీజియన్ కార్యదర్శి మొగిలి వేణు రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడిన ఆయన మండల ప్రజలకు, కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.

హైదరాబాద్ గాంధీ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ చైర్మన్ ప్రకాష్ గౌడ్, పీసీసీ అధ్యక్షులు ముఖేష్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ఐఎన్‌టీయూసీ 327 జనరల్ సెక్రటరీ ఈ. శ్రీధర్ చేతుల మీదుగా ఈ శ్రామిక శక్తి అవార్డు అందుకోవడం తనకు మాత్రమే కాకుండా జిల్లాకు గౌరవాన్ని మరింత పెంచిందన్నారు.




కష్టపడే కార్మికులను గుర్తించి గౌరవించడంలో ఐఎన్‌టీయూసీ ఎప్పుడూ ముందుంటుందని, కార్మికుల సమస్యల పరిష్కారానికి సంస్థ నిరంతరం కృషి చేస్తుందని వేణు రెడ్డి స్పష్టం చేశారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని పేర్కొంటూ, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# రైతులు ఎలాంటి ఆందోళన చెందకండి

- **జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**
- **మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి**
- **మద్దులపల్లి, నాగులవంచ, మధిర మార్కెట్ యార్డులలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం,మే 01,(డీడీ9 వార్త):**

మొక్కజొన్న కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ రైతులకు భరోసా కల్పించారు.*జిల్లా కలెక్టర దివాకర టీఎస్ పాలేరు నియోజకవర్గం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మధిర నియోజకవర్గంలోని చింతకాని మండల పరిధిలోని నాగులవంచ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, అలాగే మధిర వ్యవసాయ మార్కెట్ యార్డు లోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు మొక్కజొన్న రావడం జరుగుతుందని తెలిపారు.అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ప్రైవేట్ మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు వస్తున్నారని, దీంతో ఒక్కసారిగా కొనుగోలు కేంద్రాలపై ఒత్తిడి పెరిగిందన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు తక్షణం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.రవాణా,హమాలీ సంబంధిత సమస్యలు ఎలాంటి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు.మార్కెట్ యార్డుల్లోకి వచ్చే నాణ్యమైన మొక్కజొన్నను మద్దతు ధరతో 2-3 రోజుల్లో కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.వాతావరణంలో మార్పుల కారణంగా అకాల వర్షపాతం వలన మొక్కజొన్న ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు తూకం చేసి సురక్షితంగా నిల్వ చేయాలని తెలిపారు. పంట దిగుబడి అధికంగా ఉన్న ఈ సమయంలో రైతులకు అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు. మొక్కజొన్న నిల్వపై అన్ని మార్కెట్ యార్డుల్లో సమాంతరంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు కొనుగొలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. అకాల వర్షాలకు ముందస్తు చర్యల్లో భాగంగా గన్నీబ్యాగులు, టార్పాలిన్ కవర్ లు అందుబాటులో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ పీ.వీరాంజనేయులు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి,ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పి.అనిత, మధిర మార్కెట్ కమిటి చైర్మెన్ బండారు నరసింహారావు, ఆర్డీఓ శ్రీనివాస్, మధిర తహసీల్దారు రాంబాబు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ వినయేందర్ రెడ్డి, చింతకాని తహసీల్దారు పి.బాబ్జీ ప్రసాద్,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్యవైశ్య సంఘం సన్మానం

- **విద్యార్థులకు బహుమతుల బహుకరణ**
- **పోటీతత్వానికి ప్రోత్సాహకం అంటున్న నాయకులు**

**బోనకల్, మే 01,(డీడీ9 వార్త):** ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మాన నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను శాలువాలు,ప్రశంసా పత్రాలతో సత్కరించి నగదు బహుమతులు అందజేశారు. సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుంచే లక్ష్యాన్ని ఏర్పరుచుకుని కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచడం, వారిని మరింత ఉత్సాహపరచడం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎల్లప్పుడూ సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోణతాలపల్లి పార్థ సాయి అన్వేష్, చవట వెంకటరమణ కౌశిక్,సుగ్గల కీర్తన శ్రీ అన్విత లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు,కమిటీ సభ్యులు,స్థానిక ప్రముఖులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# నెల్లుట్లలో మేడే వేడుకలు – కార్మిక హక్కులపై అవగాహన

**జనగామ మే 1(డిడి 9వార్త )బ్యూరో**

జనగామ జిల్లా, నెల్లుట్ల గ్రామంలో మేడే సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు జడ్జిలు, న్యాయవాదులు, లింగాల గణపురం ఎస్ఐ పాల్గొన్నారు.

ఆటో రిక్షా కార్మికులు, అమాలి కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బంది సహా వివిధ రంగాల కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు, కార్మిక హక్కులు, చట్టాలు మరియు సంక్షేమ అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపూర్ చెరువు సొసైటీ ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**జనగామ మే 1(డిడి 9వార్త )బ్యూరో**

ఇబ్రహీంపూర్ గ్రామంలో చెరువు సొసైటీ ముదిరాజ్ సంఘం నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలనే లక్ష్యంతో ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ కమిటీలో సర్పంచ్ గా గిరబోయిన సతీష్, ఉప సర్పంచ్ నూనె మల్లేష్, కార్యదర్శిగా పండుగ యాకన్న బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా నూనె కొమురయ్య, నిమ్మల సారయ్య, మడికంత లక్ష్మయ్య, పులి మల్లేష్, శివార్ల గట్టయ్య, పొన్నం యాకన్నలను నియమించారు.

ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు సంఘ ఐక్యతను బలోపేతం చేసి, చెరువు సంరక్షణతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఇ కార్యక్రమంలో పండగ ఉప్పలయ్య, నూనె పెద్ద ఉప్పలయ్య, పండుగ ఆంజనేయ శివర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీవిజ్ఞాన్ స్కూల్ విద్యార్థులను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

**మణుగూరు. మే 1 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలంలోని గుట్టమల్లారం గ్రామానికి చెందిన శ్రీవిజ్ఞాన్ స్కూల్ పదో తరగతి ఫలితాలలో మరోసారి అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్కూల్ యాజమాన్యం, విద్యార్థులను ఘనంగా సత్కరించారు.పదో తరగతి పరీక్షల్లో 578 మార్కులు సాధించిన వాసం కార్తీక్ (తండ్రి: రాజభూషణ్) ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. మండల స్థాయి విజయంతో ఆగిపోకుండా భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో ప్రధమ స్థానం సాధించి తల్లిదండ్రులకు, మణుగూరు పట్టణానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదే విధంగా 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాలతో సత్కరించారు.స్కూల్ స్థాపన నుంచి ప్రతీ సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ప్రధమ, ద్వితీయ స్థానాలు సాధిస్తూ అగ్రగామిగా నిలుస్తున్న శ్రీవిజ్ఞాన్ యాజమాన్యం సప్పిడి సాంబశివరెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ, వారికి ఉజ్వల భవిష్యత్తు కల్పించాలని యాజమాన్యం మరియు ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, సీనియర్ నాయకులు సామ శ్రీనివాసరెడ్డి, గుట్టమల్లారం సర్పంచ్ కారం పూజిత, లంకమల్లారం సర్పంచ్ పూనెం రమేష్, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, ఉపాధ్యాయులు సత్యం, శ్రీరాములు, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత వేసవి బోధన తరగతులు జెడ్పిహెచ్ ఎస్ పసరలో ప్రారంభం

- **పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శ్రీకారం**

**గోవిందరావుపేట, మే 1 (డిడి 9 వార్త)**

విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేకంగా పలుకుతూ ఉచిత వేసవి బోధన తరగతులు పస్రా జెడ్పిహెచ్ఎస్ లో నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం ప్రకటించింది. మే 1వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 7:30 గంటల నుంచి 10 గంటల వరకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగనుంది. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఈ తరగతులు నిర్వహించబడుతున్నాయి.

10వ తరగతి విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడనుంది. విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ ప్రయత్నాన్ని స్థానికులు, తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యలో రాణించాలని నిర్వాహకులు సూచించారు.



# అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం..

- **కార్మికుల ఐక్యతే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్న ఎమ్మెల్యే..**

**మణుగూరు. మే 1 (డి డి 9వార్త)**

కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా శుక్రవారం నాడు మణుగూరు పట్టణంలోని CSP రోడ్ లో గల కోల్ ట్రాన్స్ పోర్ట్ గుమస్తాల సంఘం కార్యాలయంలో, మరియు అదే ప్రాంతంలో గల బొగ్గు ముఠా వర్కర్స్ కార్యాలయం నందు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సేవలను స్మరించుకుంటూ.. వారి హక్కులు, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు. కార్మికుల ఐక్యతే సమాజ అభివృద్ధికి పునాది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో కోల్ ట్రాన్స్ పోర్ట్ గుమస్తాల సంఘం నాయకులు, బొగ్గు ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు,14 టైర్ యూనియన్ నాయకులు,12 టైర్ యూనియన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు,సర్పంచులు, ఉప సర్పంచులు, డ్రైవర్ లు,కార్మికులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ శ్రీకారం

- **మే 31వరకు దాతల సహకారంతో ప్రతీ రోజూ మజ్జిగ పంపిణీ**



**బోనకల్,మే 01,(డిడీ9 వార్త):** బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.మండల కేంద్రంలోని ఖమ్మం బస్ స్టాప్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షులు చేదే వెంకటేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దల జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు ప్రతిరోజు ఒక్క కుటుంబం చొప్పున మే నెల 31వ తేదీ వరకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు.ప్రతిరోజూ ఉదయం 11 గంటలకు ఖమ్మం బస్ స్టాప్ వద్ద ప్రజలకు ఉచితంగా మజ్జిగ అందజేయబడుతుందని చెప్పారు.మొదటి రోజు మజ్జిగ దాతలుగా తెల్లాకుల యాదయ్య, వెంకట నర్సమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు తెల్లాకుల శ్రీనివాసరావు-రజిని దంపతులు,రెండవ దాత చెదే మల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు చెదే సాయిబాబు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గుర్రం పూర్ణచంద్రరావు,వెచ్చ సీతారామయ్య,ఇమ్మడిశెట్టి రాము,రంగా జనార్దన్,కలవల లక్ష్మీనారాయణ, మిరియాల రవి,కటకం రవి,కొణతాలపల్లి నాగేశ్వరరావు,కటకం శ్రీనివాసరావు,బచ్చు వెంకటేశ్వరరావు,గల్లా ఉదయ్ కుమార్,పోపూరి శేషుబాబు,పోపూరి సూరజ్,గుర్రం శ్రీనివాసరావు,రంగా అనురాధ,పల్లపోతుల రేవతి, సుగ్గల శ్రావణి, కొణతాలపల్లి కిట్టు,వేమ లలిత, బచ్చు సరిత,బోనకల్ మాజీ జడ్పిటిసి,గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండ, సిపిఎం నాయకులు ఉప్పర శ్రీను,షేక్ షీలార్,గద్దె రామారావు,కొంగర భూషయ్య,ఏసుపోగు బాబు, ఎరగాని నాగరాజు,జోనబోయిన గురవయ్య,గంగుల శివ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండపనేని సుధాకర్ రావు, తేళ్లూరి రమేష్,చిట్టోజు శ్రీనివాస్ తదితరులు మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు,ఆర్యవైశ్య సంఘం నాయకులు ,స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు.వేసవి వేడిలో ప్రజలకు ఉపశమనం కలిగించే ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.



# ముష్టికుంట్ల గ్రామ బిఆర్టియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**బోనకల్,మే 01,(డిడీ9 వార్త):** మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో మేడే సందర్భంగా బిఆర్టియు ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఘనంగా ఎగరవేయడం జరిగింది.బిఆర్టియు కార్మిక శాఖ అధ్యక్షులు పండ గోపాలరావు జెండా ఎగురవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్టియు మండల కార్మిక శాఖ అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ ఇబ్రహీం,కొట్టె నరేష్,మండల్ నాయకులు, కొట్టె సునీల్,బీసీ సెల్ మండల కార్యదర్శి దొప్ప ప్రసాద్,గ్రామ శాఖ అధ్యక్షుడు దొప్ప కృష్ణ, బాలు, శ్రీను బంధం నాగేశ్వరరావు,బొద్దుపల్లి కొండలరావు బోయినపల్లి మంగయ్య,బొద్దుపల్లి మల్లయ్య,బంధం శ్రీను,ఎస్ కే రఫీ,షేక్ ఆరీఫ్ షేక్ నాగులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మోర్చా రాష్ట్ర కన్వీనర్‌కు ఘన సత్కారం

**జనగామ మే 1(డిడి 9వార్త )**
**బ్యూరో**



ఇటీవల మహిళా మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) కుమార్తె పెరుమాండ్ల విద్యావతిని శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా మాజీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ ఆమెను అభినందించి, నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మహిళా మోర్చాలో ఆమె మరింత చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.





# రైతు ద్రోహిగా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుది

**పాలకుర్తి మే 01(డిడి 9 వార్త)**

హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారని ఆరోపించారు తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ట్రాన్స్‌పోర్ట్ పేరుతో రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు రైతు బంధు పథకాన్ని నిర్వీర్యం చేసి రైతులను మోసం చేసిందని విమర్శించారు మొక్కజొన్న కొనుగోళ్లు జరగడం లేదని గన్నీ బ్యాగ్‌ల కొరత ట్రాన్స్‌పోర్ట్ సమస్యలు యూరియా నీరు విద్యుత్ కొరతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు పంటలు, నీటి సరఫరా పై ప్రభుత్వం ఎలాంటి సమీక్షలు చేయడం లేదని విమర్శించారు రైతుల సమస్యలను పట్టించుకోక పోవడంతో కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వెళ్లేందుకు భయపడుతున్నారని అన్నారు ఒక్క ఎమ్మెల్యే అయినా కొనుగోలు కేంద్రాలను సందర్శించారా అని ప్రశ్నించారు కేటీఆర్ ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహిస్తున్నామని, వచ్చే ఏడాది కేసీఆర్‌తో భారీ రైతు సభ ఏర్పాటు చేసి రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించకపోతే తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు



# ఇబ్రహీంపూర్ చెరువు కట్టకు నిప్పు – మంటలు అదుపులోకి

**జనగామ మే 1(డిడి 9వార్త )**
**బ్యూరో**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో చెరువు కట్టకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టిన ఘటన కలకలం రేపింది. కట్ట సగానికి పైగా కాలిపోగా, సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

ఈ ఘటనపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏఐటియుసి నేత గట్టయ్య జీవిత చరిత్ర పాటల సి.డి ఆవిష్కరణ

- **జీవితాంతం కార్మికుల హక్కుల కోసం పోరాడిన నిస్వార్ధ కార్మిక నాయకుడు గట్టయ్య.**
- **సి.డి ఆవిష్కరణ చేసిన సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు.**



**డిడి9వార్త / రామగుండం మే 2:** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మాజీ అధ్యక్షులు వై.గట్టయ్య జీవిత చరిత్ర ఆధారంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో పాటల సి.డి ని పవర్ హౌజ్ కాలనీ లోని గట్టయ్య ఇంటి వద్ద సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. శుక్రవారం మేడే సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్,గట్టయ్య జీవిత చరిత్ర పై కవి, రచయిత, భూపాలపల్లి ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్ సహకారంతో ఈ పాట రచించి విడుదల చేయడం జరిగిందని దినేష్ పేర్కొన్నారు. సి.డి ని ఆవిష్కరణ చేసిన కనకరాజు మాట్లాడుతూ కామ్రేడ్ గట్టయ్య జీవిత చరిత్ర ఆధారంగా పాట ను తయారు చేయించి నాతో ఆవిష్కరణ చేయించడం సంతోషం కలిగించే విషయమని, గట్టయ్య సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి లో వివిధ రకాల పదవులు చేపట్టి కార్మిక వర్గం కోసం కృషి చేశారని ఆయన కొనియాడారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ మంచికి మారుపేరు నీతికి నిజాయితీకి చిరునామా గట్టయ్య అతి చిన్న స్థాయి నుండి పార్టీలో యూనియన్ లో అంచెలంచెలుగా ఎదిగిన నాయకులు వారిని చూసి ఎంతోమంది స్పూర్తి తీసుకొని పార్టీలో యూనియన్ లో పనిచేస్తున్నారని, అయన జీవితాంతం కార్మికుల హక్కుల కోసం పోరాడారని నిస్వార్ధ నాయకుడని పేర్కొన్నారు. అనంతరం కార్మికుల సమస్యలు కోసం గత రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్యమంత్రులతో చర్చించిన ఫోటో గ్యాలరితో మెమోంటో అందించడం జరిగిందన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్, ఏఐటియుసి నాయకులు జి.విజయ్ కుమార్, గట్టయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## SWF (CITU) ఆధ్వర్యంలో జరిగిన

# కార్మిక దినోత్సవ వేడుకలు..

- **జెండా ఆవిష్కరించిన ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణాల రాంబాబు.**

**మణుగూరు. మే 1 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,, మణుగూరు పట్టణం లోని టి ఎస్ ఆర్ టి సి మణుగూరు డిపో ముందు స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం(మేడే) సందర్భాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అధ్యక్షులు R.N.RAO అధ్యక్షన ఈ కార్యక్రమాన్నినిర్వహించారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ (సి ఐ టి యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణాల రాంబాబు గారు జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మణుగూరు మండల CITU నాయకులు సత్రంపల్లి సాంబశివరావు మాట్లాడుతూ.. కార్మికుల ఐక్యతే దేశ సౌభాగ్యానికి చిహ్నమని,కార్మికులంతా కలసి కట్టుగా పనిచేసి తమ హక్కులను సాధించుకోవాలని ఈ సందర్భంగా మేడే సందేశాన్ని అందించారు. మణుగూరు డిపో కార్యదర్శి తాటి సుధాకర్ సీనియర్ కామ్రేడ్ ఎస్కె. సలీం, పి.వెంకటేశ్వర్లు, కంగాల. రామకృష్ణ, SWF రీజినల్ సహాయ కార్యదర్శి కె.వి.రామరావు యాగడి.నరసింహారావు, జి.లూర్ధయ్య, ఎస్.రాంబాబు, సిహెచ్. లింగయ్య, సిహెచ్.నాగేశ్వరావు, పి లాలయ్య, సిహెచ్.ఉపేందర్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# హిందువులారా హిందూ సమ్మేళనం కు తరలిరండితుండ్ల శ్రీనివాస్

**డిడి9వార్త / పెద్దపల్లి మే 2:**



పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం పట్టణం లో కమిటీ సభ్యులతో కలసి స్థానిక శ్రీ భక్తంజనేయ స్వామి దేవాలయం నుండి అంబేద్కర్ చౌక్ వరకు ఇంటి ఇంటికి తిరుగుతూ రామగుండం పట్టణం లో జెనుకో మైదానంలో మే 03 న జరిగే సమ్మేళనంకు హిందూ బంధువులు అందరు కుడ సమ్మేళనానికి కుటుంబ సమేతంగా భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కమిటీ అధ్యక్షులు తుండ్ల శ్రీనివాస్ పటేల్ కోరారు.ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ కులాలు, ప్రాంతాలు వృత్తులు, రాజకీయ, పార్టీలు వేరైనా మనమంతా హిందువులం అనే భావన కలిగి జీవించినప్పుడే మన దేశాన్ని, ధర్మాన్ని, ఆలయాలను, ఆడబిడ్డలను రక్షించుకోగలమని అన్నారు.అలాగే సంఘ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనంకు హిందువులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుండ్ల శ్రీనివాస్ పటేల్, సెక్రటరీ రాపోల్ కుసుమ కుమారి, ట్రెజరర్ కంద లోకానందం,నాయకులు కందుల సంధ్య రాణి, పైతరీ రాజు కమిటీ సభ్యులు కౌశిక వెంకట రమణ, వోడ్డేపల్లి సురేష్, జాగటి శ్రీకాంత్, మడ్డి అన్వేష్, తాటి పెల్లి శివ ప్రసాద్, రామిని శేశిధర్, తోడుపునూరి సునీల్, పరకాల మురళి గౌడ్,ఇమ్మడిశెట్టి రవి ప్రసాద్,కౌశిక విజయ లక్ష్మి, దొంతుల మాధవి, మామిడి విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హేమచల లక్ష్మి నృరసింహ స్వామి వారి కళ్యాణ కామనీయం

- **మహోత్సవానికి హాజరైన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క ...**
- **రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికీ ముత్యాల తలంబ్రాలతో పాటుగా పట్టు వస్త్రాలు అందజేత....**





**మంగపేట మే 01డీడీ 9 వార్త**

మంగపేట మండలం మల్లూరు గ్రామం లో క్రీస్తు శకం ఆరవదశబ్దం లో స్వయంభుగా వెలసిన శ్రీ హేమాచల లక్ష్మీ నృరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనాడు జరిగిన స్వామి వారి కళ్యాణం కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క హాజరవ్వగా దేవస్థాన ఈవో తో పాటుగా ఆలయ అర్చక సిబ్బంది పూర్వకుంభంతో స్వాగతం పలకగా అభిజిత్ లగ్నమందు స్వామి కళ్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి ముత్యాల తలంబ్రాలతో పాటుగా పట్టు వస్త్రాలను అందజేశారు, ఈ సందర్భంగా స్వామి వారి దర్శనం అనంతరం వారి చరిత్ర ను విశిష్టతను వివరించి శేష వస్త్రమును అందజేసిన అర్చక సిబ్బంది ఈ కార్యక్రమంలో...

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ గారు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకెన్ ,ITDA పి ఓ ఏటూరునాగారం లెనిన్ వత్సల్ ,జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ,జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి , RDO ములుగు వెంకటేష్ , ASP ఏటూరునాగారం మనన్ బట్ ,రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య ,MRO తోట రవీందర్ , మల్లూరు దేవస్థానం ఏవో విరస్వామి ,మరియు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు....





## నారాయణపూర్‌లో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

**బచ్చన్నపేట మే 1(డిడి 9వార్త )**

నారాయణపూర్ గ్రామంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా హమాలీ సంగం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామంలోని కార్మికులు ఐక్యంగా పాల్గొని తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకునే దిశగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని బంద్రు మల్లయ్య, పొన్నెబోయిన బిక్షపతి, పొన్నెబోయిన చంద్రయ్య, పరిదే సత్తయ్య, వస్పరి నర్సిములు, ఇండ్ల కృష్ణ, ఇండ్ల చిన్న రాములు, పొన్నెబోయిన కర్ణాకర్, పొన్నెబోయిన భాస్కర్, పొన్నెబోయిన యాదగిరి, జంగిటి కర్ణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పరిదే స్వప్న, ఉపసర్పంచ్ పొన్నెబోయిన క్రాంతి కుమార్, ఇండ్ల భూపాల్ మరియు మాసపేట మల్లా రెడ్డి,ఎండీ మహేబూబ్, దామెర గీత తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పరిదే స్వప్న మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని, వారి కృషివల్లనే సమాజం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ క్రాంతి కుమార్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్మికుల ఐక్యత, హక్కుల పరిరక్షణ, భద్రతా ప్రమాణాల పాటింపు వంటి అంశాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి, గ్రామంలో కార్మికుల ఐక్యతను ప్రతిబింబించింది.



# గుండాల మండలంలో ఘనంగా 141వ మేడే వేడుకలు

**గుండాల మే 1 (డి డి 9 వార్త).**

141 వ కార్మిక దినోత్సవం మే డే వేడుకలు గుండాల సాయనపల్లి దామరతోగులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, బచ్చల రామయ్య జెండాను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల సాధన కోసం జరిగిన పోరాటాలను స్మరించుకోవడం మేడే యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. కార్మిక వర్గం దేశ అభివృద్ధికి మూలస్థంభమని, వారి కష్టానికి తగిన గౌరవం, హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు.

కార్మికుల ఐక్యత, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో స్థానిక కార్మికులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు షాహిద్ బి కే యంయు మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ ఎస్కె సాహెబ్, గంగాధరి రాజయ్య, సనప చందు మోడం సతీష్ రామ్ మల్లేష్, నాసిర్ పవన్ హరీష్. తదితరులు పాల్గొన్నారు.